www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం 20, ఆగస్టు 2024 పేజీలు : 3

## పార్లమెంట్ సభ్యునికి రాఖీ కట్టిన మంత్రి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఆగస్టు 19 :** పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ రాష్ట్ర మంత్రి సీతక్క రాఖీ కట్టారు. అన్నా-చెల్లెళ్ల అనురాగ బంధానికి అక్కా-తమ్ముళ్ల ఆప్యాయ బంధానికి ప్రతీక రక్షా బంధన్ పురస్కరించుకొని సోమవారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



# నిద్రమత్తులో దేవాదాయ శాఖ అధికారులు..?

- దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జాకు గురైన పట్టని వైనం
- తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టి, నోటీసులు అందించి చేతులు దులుపుకున్న ఎండోమెంట్
- కూల్చివేసిన నిర్మాణాలనే తిరిగి కొనసాగిస్తున్న అక్రమార్కులు
- చర్యలు తీసుకుంటామన్న ఈవో అరుణకుమారి

2లో..

గండిపేట్ మండల పరిధిలో దేవాదాయ శాఖ అధికారులు ఉన్నారా లేరా అనే సందేహం కలుగుతుంది. దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జాలకు గురై నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ఎలాంటి స్పందన చూపకపోవడం విడ్డూరం కలిగిస్తుంది. మండల పరిధిలోని భూములు అసలే కోట్లల్లో ధరలు పలుకుతున్నాయి. మండల పరిధిలో కోట్ల విలువచేసే భూములు ఖాళీగా కనిపించడమే పాపంగా మారింది. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములే కాకుండా ఏకంగా దేవుడికి సంబంధించిన భూములను సైతం కబ్జాదారులు వదిలిపెట్టడం లేదు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి సహాయ సహకా రాలు అందించి కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గండిపేట్ మండల పరిధిలో విపరీతంగా కబ్జాలు పెరిగిపోయాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి తుల్జారాం దేవాలయం సమీపంలోని సర్వే నెంబర్లు 116, 112, 125 లలో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా కొనసాగిస్తున్నారు. అడ్డుకునే వారు లేకపోవడంతో విచ్చలవిడిగా నిర్మాణాలను చేపడుతున్నారు.

● రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్

## రైతు రుణమాఫీపై అన్ని మండలాల్లో ప్రజావాణి

**అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ జిల్లా కలెక్టర్: జితేష్ వి.పాటిల్**




భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్షరం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా 12-12-2018 నుండి ఆగస్టు 15, 2024 వరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసు కున్న వారిలో రుణమాఫీ కానీ వారు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని 23 మండలాల్లో వ్యవ సాయ

మిగతా2 లో..

## అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్**



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్: అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ అధికారులు ఆదేశించారు.

మిగతా2 లో..

## రైతు రుణమాఫీపై వినతులు అందించేందుకు అధికారులు నియామకం

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) : రుణమాఫీ పై వినతులు స్వీకరించేందుకు మండలానికి ఒక అధికారి నియమించినట్లుజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు రైతులు రుణమాఫీ పై వినతులు అందించేందుకు ప్రతి మండలంలో ఒక వ్యవసాయ శాఖ అధికారికి నేరుగా వినతి పత్రాలను

మిగతా2 లో..



# నిద్రమత్తులో దేవాదాయ శాఖ అధికారులు ..?

(మొదటి పేజీ తరువాయి)

దేవుడి భూములనే టార్గెట్ చేసి నిర్మాణాలను చేపట్టడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గతంలో ఈ సర్వే నెంబర్లలోని కొన్ని నిర్మాణాలను అధికారులు కూల్చి వేశారు. మరికొన్ని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అయితే నోటీసులు ఇచ్చిన నిర్మాణాలను కూల్చి వేయకుండా తాత్సారం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు కూల్చివేసిన నిర్మాణాలను కొందరు బరితెగించి నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికంగా ప్రజలు మండిపడుతున్నారు. కాగా చర్యలు తీసుకునే విషయంలో అధికారులు అంతగా ఆసక్తి చూపడం లేదని స్థానికంగా ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధానంగా సర్వే నెంబర్ 116 లోని నిర్మాణాలను కూల్చివేయగా మిగిలిన సర్వే నెంబర్లు 112, 125లలో నిర్మాణాలను వదిలేసారని తెలుస్తుంది. అయితే నిర్మాణాలను కూల్చి వేసినప్పటికీ తిరిగి సదరు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. దేవాదాయ భూములు 28 ఎకరాల 24 గుంటలలో విస్తరించి ఉండగా ఇప్పుడు ఐదెకరాల లోపే పరిమితమైందని స్థానికంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలతో భూమి కూచించుకుపోతున్నా అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

### అనుమతులు ఎవరిస్తున్నారు..?

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో దేవాదాయ శాఖకు చెందిన భూముల్లో నిర్మాణాలు రోజుల తరబడి కొనసాగుతున్నాయి. కానీ ఈ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు అంటున్నారు. మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు పట్టకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు అంటున్నారు. కనీసం టౌన్ ప్లానింగ్ అధికారులైన చర్యలు తీసుకోవాల్సింది పోయి పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేస్తున్నారు. ఈ నిర్మాణాలను కొనసాగించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు ముడుపులు ఏమైనా తీసుకున్నారా అనే అనుమానాలను సైతం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దేవాదాయ శాఖ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం : ఈఓ అరుణ కుమారి

దేవాదాయ భూముల్లో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని ఈఓ అరుణ కుమారి అన్నారు. భూములలో నిర్మాణాలపై స్పందించిన ఆమె మాట్లాడుతూ.. దేవాలయం భూమికి సంబంధించి కాంటెమ్ట్ ఆఫ్ కోర్ట్ లో వేయడం జరుగుతుందన్నారు. దేవాలయం భూములు సర్వే చేయించేందుకు ప్రయత్నం చేయగా సర్వేయర్ లేక సర్వే చేపించలేక పోతున్నామన్నారు. 28 ఎకరాల 24 గుంటల దేవాలయ భూమి ప్రస్తుతం 3 ఎకరాలకు పరిమితమైందన్నారు.

116, 112, 125 సర్వే నెంబర్ లో కొనుగోలు చేసిన వారు ఎవరైనా ఉంటే అమ్మిన వారి నుంచి మీ డబ్బులు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికైనా భూములను దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుంటుందని వివరించారు. ఈ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన విద్యుత్, జలమండలి, మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్ అధికారులకు 22 ఏఎల్‌సీ కింద నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యుత్ అధికారులను విద్యుత్ నిలిపివేయాలని కోరగా వారు స్పందించడం లేదన్నారు. అన్ని డిపార్ట్మెంట్ అధికారులు మాకు సహకరిస్తే దేవాలయ భూములను స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన తల్లాడ మండల సమాఖ్య భవనం..






**- ఏడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు నిర్మాణాలు శూన్యం..**

**- శిథిలావస్థలో ఉన్న భవనంలో కాలం వెళ్లదీస్తున్న మహిళా సంఘాలు..**

**- మంత్రి శంకుస్థాపనలు చేసిన ముందుకు పోని భవనాలు..**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** తల్లాడలోని మహిళ సంఘాల భవనం ( స్త్రీశక్తి ) నిర్మాణాలు శిలాఫలకానికే పరిమితమయ్యాయి. తల్లాడలో ఆ భవనాల నిర్మాణానికి గత ప్రభుత్వం 25 లక్షలు మంజూరు చేసింది. అదేవిధంగా ఆ భవనాల నిర్మాణానికి అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపనలు కూడా చేశారు. అయినా కూడా ఇప్పటివరకు ఆ భవనాలు నిర్మాణాలు జరగటం లేదు. ఇలా శిలాపలకానికే పరిమితమై వెక్కిరిస్తున్నాయి. దీంతో మహిళా సంఘాలు ఆ పాత భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. శిధిలావస్థలో ఉన్న ఆ భవనం ఎప్పుడు కూలుతుందోననే ఆందోళనలో మహిళలు ఉన్నారు. అధికారులు ఇప్పటివరకు ఆ భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఆ భవనంలోనే కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు మంజూరు చేస్తున్నప్పటికీ భవనాలు నిర్మించడంలో వెనకడుగు వేస్తున్నారు. తల్లాడ మండల వ్యాప్తంగా 27 గ్రామపంచాయతీలకు చెందిన మహిళా సంఘాలు ఈ కార్యాలయానికి నిత్యం వస్తూ పోతుంటారు. ఈ ప్రభుత్వంలోనైనా తల్లాడ మండల స్త్రీశక్తి భవనాలు నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.






# ఆర్జేసి కృష్ణ కు రాఖీలు కట్టిన మహిళా అధ్యాపకులు



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** ఖమ్మం ఎస్.బి.ఐ.టి, ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ కు రక్షాబంధన్ సందర్భం గా ఆర్జేసి మహిళా అధ్యాపకులు, ఉద్యోగినులు సోమవారం రాఖీలు కట్టారు. తమకు కళాశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆర్థిక రక్షణ అందిస్తున్న తమ కళాశాల ఛైర్మన్ కు ఆనందోత్సవాల తో రక్షా బంధన%శీ% కట్టి తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. మహిళా అధ్యాపకులు, ఉద్యోగినులు కృష్ణ ముంజేతి కి రక్షలు కట్టి మిఠాయి లు తినిపించి సోదర ప్రేమ ను వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు సునంద, జ్యోతి,జ్యోతిర్మయి, ఉద్యోగులు సంధ్య,సునీత తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో జంధ్యా ధారణ వేడుకలు



**?రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్టు-19(అక్షరం న్యూస్ ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తడక బాలకిషన్ ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి పర్వదినం వేడుకలు నేత్ర పర్వంగా జరిగాయి. వేద పండితులు హోమము పూర్ణావతి విశేష పూజలు, గాయత్రి ధారణ చేయించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద అందజేశారు. సంఘ ప్రతినిధులు గౌడ కృష్ణారి శ్రీరామ్ మనోహర్ దొంత బాల్రాజు, ఎనగందుల శంకరు, దశరథము, తడుక ప్రభాకర్, గౌడ సహదేవ్, తాటిపాముల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం .డేవిడ్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి (7), స్త్రీ శిశు సంక్షేమ శాఖ 1, ఎల్డిఎం 1, డిపిఓ 1, డీఎఫ్ఓ 1, డిపిఆర్ఓ 1, పోలీస్ 1, మొత్తం కలిపి (13) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేకుంటే తగిన సూచనలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై అన్ని మండలాల్లో ప్రజావాణి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు (ఏవో) మంగళవారం (20-08-2024) నుండి 30-08-2024 వరకు రైతు రుణమాఫీ పై ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతు రుణమాఫీ కానీ రైతులందరూ తమ తమ మండలాల్లోని వ్యవసాయ అధికారులను (ఏవో) కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని వివరించారు. జిల్లాలోని అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెల్లిస్తుందని. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ సదావకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదేని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేస్తామని తెలిపారు. జిల్లాలోని 23 మండలాల వ్యవసాయ అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు కింద పొందుపరచడం జరిగింది.

# ... అధికారులు నియామకం

(మొదటి పేజీ తరువాయి)

అందించవచ్చని తెలిపారు. జనగామ మండలం కు కరుణాకర్ (7288 894739), బచ్చన్నపేటకు విద్యాకర్ రెడ్డి (7288894741), నర్మెట్టకు సంతోషి (7288894742) , తరిగొప్పులకు బీనా (72888 94738), పాలకుర్తి కి పరశురాం(7288894732), కొడకండ్లకు విజయ్ రెడ్డి( 7288894737), దేవరుప్పలకు సంతోష్ (8096116885), స్టేషన్ ఘన్ పూర్ కు చంద్రన్ కుమార్ (7288894727), చిల్పూర్ కు వినయ్ కుమార్ (8247637915) , జఫర్గడ్ కు శిరీష (7993368101), రఘునాథపల్లి కి శ్రీనివాసరెడ్డి (7288894730), లింగాల ఘనపూర్ కు వెంకటేశ్వర్లు (7288894731), వ్యవసాయ శాఖ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. కాగా జనగామ, రఘునాథపల్లి మండలాలలో వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం లోనూ, మిగతా మండలాలలో రైతు వేదిక లోనూ అధికారులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకుఅందుబాటులో ఉంటారని,ప్రతి రైతు తమ సమస్యను పరిష్కరించే వరకు రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని రైతులు సంబంధిత అధికారులని మండలాలలో కలిసి వినతులు అందజేయాలని తెలిపారు.

## రాఖీ వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** శ్రావణ పౌర్ణమి సందర్భంగా జరిగిన రక్షాబంధన్ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కుటుంబ సభ్యులతో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో సోదర, సోదరీమణుల అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు అనుబంధం,ప్రేమ అతి పవిత్రమైనదని, ఒక సోదరి కట్టే రక్షాబంధనం అంటే మెట్టినింటిలో తనకు ఆపద వచ్చిన రాకున్నా ఒక సోదరుడుగా నాకు రక్షగా ఉండాలని రక్షాబంధనం కడితే ఆ గుర్తుగా జీవితకాలం తోడుంటానని ఒక సోదరుడు చేసే ప్రతిజ్ఞ రాఖీ పండుగని, అనాదిగా హిందూ సాంప్రదాయపరంగా వచ్చే ఈ రక్షాబంధనం ఈ రోజులలో కూడా మరిచిపోకుండా అందరూ జరుపుకోవడం చాలా గొప్ప విషయమని అభివర్ణించారు. ఈ స్పీడ్ యుగంలో కూడా కనీసం ఈ రోజైనా సోదర సోదరీమణులు మనసు విప్పుకుని మాట్లాడే సమయం దొరుకుతుందని, గత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటారని, గతంలో ఏవైనా కుటుంబ కలహాలు మనస్పర్థలు జరిగి ఉంటే వాటిని మర్చిపోయి అన్నా చెల్లెలు కలిసిపోతారని ప్రతి ఒక్కరూ ఈ పండగను ఆనందంతో సంతోషంతో జరుపుకోవాలని మల్లీ బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెల్లెల్లు సైదమ్మ, పద్మ.కుటుంబ సభ్యులు ధనలక్ష్మి. కవిత తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండల వ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు..

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం నూతనకల్, మల్లవరం గ్రామాలలో తల్లాడ వైద్య సిబ్బందితో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులలో డాక్టర్ విజయ చందర్ డాక్టర్ గోపి డాక్టర్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్లు భాస్కర్, పెద్ద పుల్లయ్య జయలక్ష్మి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరములకు హాజరైన వారికి ప్రస్తుతం మన ఇంటి పరిష్కారాలలో నీటినిలవుల వల్ల దోమల యొక్క అభివృద్ధి పెరిగి జ్వరాలు వస్తున్నాయి. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా జాగ్రత్త వహించాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ఎవరికైనా జ్వరం ఒళ్ళు నొప్పులు మొదలైన లక్షణాలు ఉంటే




వెంటనే తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి చికిత్స పొందాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# వైరా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా లయన్ డాక్టర్ దారెల్లి కోటయ్య

**ఖమ్మం/వైరా ఆగస్టు 19 (అక్షరంన్యూస్):** వైరా డాక్టర్స్ అసోసియేషన్ సమావేశం శ్రీ శారద నర్సింగ్ హెూమ్ లో సోమవారం లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది సమావేశంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ వైద్యులు శ్రీ శారదా నర్సింగ్ హెూమ్ చైర్మన్ లయన్ డాక్టర్ దారెల్లికోటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సెక్రటరీగా డాక్టర్ భార్గవ ట్రెజరర్ గా డాక్టర్ నీలా సతీష్ కుమార్ లను మరియు కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. అనంతరం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ కోటయ్య మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి పెంట్యాల భాస్కర్ రావు మోహన్ రావు ఉంద్రు శ్యాంబాబు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి డాక్టర్ ఆశాజ్యోతి హరిత అరుణ లక్ష్మి డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ కాప చంద్రకళ డాక్టర్ రవిచంద్ర డాక్టర్ శ్రీధర్ గౌడ్ లయన్స్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు సూతకాని జైపాల్ పెనుగొండ ఉపేందర్ రావ్ చింతోజు నాగేశ్వరరావు తోటకూర





శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి లగడపాటి ప్రభాకర్ రావు మిట్టపల్లి సత్యం బాబునూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు వై. బుచ్చి రామారావు కౌన్సిలర్ మాదినేని సునీత ఉంద్రు వరలక్ష్మి అబ్బూరి రమేష్ తదితరులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో

# రాఖీ వేడుకలు



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 19 (అక్షరం న్యూస్) ఖమ్మం :**

రాఖీ పౌర్ణమి వేడుకలు ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా పలువురు మహిళలు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో గ్రామ మాజీ సర్పంచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాఖీ వేడుకల్లోనూ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాఖీ వేడుక జరుపుకుంటున్న సోదరసోదరిమనులకు పండుగా శుభాకాంక్షలు తెలిపారు.

